క్లుప్తంగా

కర్నూలు వెళ్లి పింఛన్ అందజేత



కర్నూలులో లక్ష్మీదేవికి పింఛన్ అందజేస్తున్న విజయ

ఆళ్లగడ్డ : రూరల్ మండలం గ్రామానికి చెందిన వృద్ధాప్య పింఛన్ లబ్ధిదారు రాలు లక్ష్మిదేవి అనారోగ్య సమస్యతో వారం రోజుల క్రితం కర్నూలు వైద్యశాలలో చేరి చికిత్స పొందుతోంది. విషయం తెలుసుకున్న వలంటీర్ విజయ కర్నూలుకు వెళ్లి ఆసుపత్రిలో ఉన్న లక్ష్మీదేవికి పింఛన్ సొమ్ము అందజేసింది.

రక్తహీనత నివారణకు కృషి చేయాలి



యాప్‌లో తల్లీబిడ్డల సేవలపై ఆశా వర్కర్లతో మాట్లాడుతున్న వైద్యాధికారి

గోస్పాడు: చిన్నారుల్లో రక్తహీనత నివారణకు వైద్య సిబ్బంది కృషి చేయాలని అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఎయిడ్స్, టీబీ లెప్రసీ జిల్లాప్రోగ్రాం అధికారి డాక్టర్ శారదా బాయి సూచించారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశా కార్యకర్తలు, క్షేత్రస్థాయి ఆరోగ్య కార్యకర్తలతో డాక్టర్ గోపాల్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనలో భాగంగా 0–5 సంవత్సరాల చిన్నారుల్లో రక్తహీనత నివారణకు, వయస్సుతో పాటు బరువు పెరగని చిన్నారుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. 10–19 సంవత్సరాల బాలికలకు హిమోగ్లోబిన్ పరీక్షలు చేయాలని సూచించారు.

బీమా సాయం అందజేత

నంద్యాల (సిటీ): పట్టణంలోని 42వ వార్డు తెలుగుపేటలో నివాసం ఉంటున్న వెంపటి పిచ్చమ్మ మంగళవారం మృతి చెందారు. మతురాలికి వైఎస్సార్ బీమా ఉండటంతో తక్షణ సాయం కింద రూ.10 వేలు ఆర్థిక సాయాన్ని కుటుంబ సభ్యులకు వైఎస్సార్సీపీ కౌన్సిలర్ శిరీష, వార్డు ఇన్‌చార్జ్ కిరణ్ కుమార్, వార్డు సచివాలయ వెల్ఫేర్ సుధాకర్ అందజేశారు.

సర్క్యులర్ రద్దు చేయాలి

నంద్యాల(న్యూటౌన్): వీఓఏల మూడు సంవత్సరాల కాల పరిమితి సర్క్యులర్‌ను రద్దు చేయాలని వీఓఏల యూనియన్ జిల్లా కార్యదర్శి మిట్నాల తిరుపతయ్య, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని డీఆర్‌డీఏ పీడీ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని పీడీ శ్రీధర్‌రెడ్డికి అందజేశారు. వారు మాట్లాడుతూ.. సీటీఓహెచ్ ఆర్సీ పాలసీ అమలు చేయాలని, గ్రూప్ ఇన్సురెన్స్ సౌకర్యం కల్పించాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు తోటమద్దులు, బాలవెంకట్, లక్ష్మణ్‌లతో పాటు పుల్లయ్య, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

శిక్షణా తరగతులను జయప్రదం చేయండి

నంద్యాల(న్యూటౌన్): తిరుపతి నగరంలో ఈనెల 8, 9, 10 తేదీల్లో జరిగే పీడీఎస్‌యూ రాష్ట్ర విద్య, వైజ్ఞానిక, రాజకీయ శిక్షణా తరగతులను విజయవంతం చేయాలని పీడీఎస్‌యూ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి రాంబాబు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక కార్యాలయంలో పోస్టర్లను విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మోదీ ప్రభుత్వం విద్యావ్యవస్థను నిర్వీర్యం చేయడానికి నూతన జాతీయ విద్యావిధానాన్ని ప్రవేశపెట్టిందన్నారు. విద్యాకాషాయి కరణ, ప్రైవేటీకరణ చేస్తూ పేదలకు విద్యావ్యవస్థను దూరం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు బాషా, సతీష్, రమణ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

బస్సు డ్రైవర్‌పై దాడి

దొర్నిపాడు: మండలంలోని చాకరాజువేముల గ్రామంలో ఆర్టీసీ బస్సు డ్రైవర్‌పై ముగ్గురు వ్యక్తులు దాడికి పాల్పడినట్లు ఎస్ఐ తిరుపాల్ మంగళవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు మండల కేంద్రం నుంచి చాకరాజువేముల గ్రామానికి విద్యార్థులను ఎక్కించుకొని ఏపీఎస్ ఆర్టీసీ విద్యార్థి బస్సు బయలు దేరింది. గ్రామంలోని పంక్చర్ షాప్ వద్ద రోడ్డుకు అడ్డంగా ఉన్న ద్విచక్రవాహనాలను తీయాలంటూ డ్రైవర్ బాలహుసేని కోరాడు. దీంతో మమ్మల్ని బండి తీయమంటవా అంటూ మక్బుల్, మిన్నెల, కరీం అనే ముగ్గురు కలిసి దాడికి పాల్పడ్డారు. డ్రైవర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చెప్పారు.

అక్రమ కేసులు ఎత్తివేయాలి

గోస్పాడు: హర్యాణా రాష్ట్రంలో ఆశాకార్యకర్తలపై ఆరాష్ట్ర ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా సెక్రటరీ రమణకుమారి, సీఐటీయూ పీహెచ్‌సీ కార్యదర్శి శివలక్ష్మి డిమాండ్ చేశారు. స్థానిక పీహెచ్‌సీ వద్ద మంగళవారం ఆశావర్కర్ల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. వారు మాట్లాడుతూ డిమాండ్లను పరిష్కరించాలని శాంతియుతంగా సమ్మెచేస్తున్న వారిపై కేసులు బనాయించడం తగదన్నారు. మహిళలని చూడకుండా లాఠీ చార్జిచేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.









గోస్పాడులో ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం, నంద్యాల డిగ్రీ కళాశాలలో సర్వేపల్లి చిత్రపటానికి పూలమాల వేస్తున్న ప్రిన్సిపాల్ డాక్టర్ శశికళ, కేశవరెడ్డి పాఠశాలలో ఉపాధ్యాయులకు సన్మానం, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం పాలిటెక్నిక్ కళాశాలలో ..

సమాజంలో ఉపాధ్యాయుడి పాత్ర కీలకం

- ఘనంగా గురుపూజోత్సవం
- విద్యాసంస్థల్లో గురువులకు సత్కారం

నంద్యాల(న్యూటౌన్/వ్యవసాయం): విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దడంలో ఉపాధ్యాయుడి పాత్ర కీలకమని నంద్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శశికళ అన్నారు. మంగళవారం కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో విద్యార్థులు ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అధ్యాపకులు కృష్ణమూర్తి, విజయానంద్, పార్వతి, శిరోమణి, కుసుమకుమారి, తదితరులు పాల్గొన్నారు.

- స్థానిక కేశవరెడ్డి పాఠశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని రెసిడెన్షియల్ పాఠశాలలకు చెందిన 500 మంది అధ్యాపకులను ఘనంగా సన్మానించారు. విద్యాసంస్థల అధినేత ఎస్.కేశవరెడ్డి మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఉపాధ్యాయ వృత్తికి గుర్తింపు తెచ్చిన మహనీయుడు సర్వేపల్లి అని కొనియాడారు.
- పట్టణంలోని బాలా అకాడమీ పాఠశాలలో డాక్టర్ సర్వేపల్లి జయంతిని జరుపుకున్నారు. ప్రిన్సిపాల్ మాధవీలత, రవీంద్రనాథ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.
- స్థానిక లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఫరూక్‌లోని శారదా విద్యాపీఠంలో ఉపాధ్యాయులకు శాలువా, జ్ఞాపిక ప్రశంసా పత్రాన్ని ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ రవికృష్ణ అందజేశారు. కార్యక్రమంలో చంద్రశేఖర్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



నంద్యాల లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

- స్థానిక మాస్టర్ పబ్లిక్ స్కూల్ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకొని స్కూల్ డైరెక్టర్ దస్తగిరి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను సన్మానించారు.

గోస్పాడు : స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో గురుపూజోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి ఎంపీపీ ఆర్థర్‌సైమాన్, ఎంపీడీఓ భాస్కర్, ఎంఈఓలు అబ్దుల్‌కరీం, సురేంద్రనాథ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు పూలమాల వేసి నివాళ్లర్పించారు. మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన నరసింహరావు, షడ్రక్‌బాబు, రమాదేవి, లావణ్యలను శాలువాలతో సత్కరించి ప్రశంసా పత్రాలను అందజేశారు.

నంద్యాల(సెంట్రల్): నంద్యాల ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం(ఆర్ఏఆర్ఎస్) ప్రాంగణంలోని కళాశాలలో వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ రమణమ్మ ఆధ్వర్యంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డా.మోహన్ విష్ణువర్ధన్, డా.పుల్లిబాయ్, డా.చైతన్య తదితరులు పాల్గొన్నారు.

శిరివెళ్ల: మండలంలో మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పాఠశాలలో గురువులకు సన్మానాలు జరిగాయి. స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో డాక్టర్ సర్వేపల్లె రాధాకృష్ణన్ చిత్రపటానికి ప్రధానోపాధ్యాయుడు విజయకుమార్ పూల మాల వేసి నివాళులర్పించారు.

రుద్రవరం: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తువ్వపల్లె తిప్పమీదున్న ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వరరావు సర్వేపల్లి రాధా కృష్ణ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయులకు పలురకాల పోటీలు నిర్వహించారు.

ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవమైనది

దొర్నిపాడు: ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవమైనదని ఎంపీపీ అమర్‌నాథ్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని అన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులను సన్మానించారు. స్థానిక ఎంఈఓ కార్యాలయ ఆవరణలో ఉపాధ్యాయులు జనార్దన్, వాణి, రాజాదస్తగిరి, పరమేశ్వరిలను సన్మానించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ శకుంతల, ఎంపీడీఓ సుబ్బారెడ్డి, ఎంఈఓ రామచంద్రయ్య, ఉపాధ్యాయులు రామనందకిశోర్, ఓబులేసు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తి చేపట్టడం పూర్వజన్మ సుకృతం

చాగలమర్రి: ఉపాధ్యాయ వృత్తి చేపట్టడం పూర్వజన్మ సుకృతమని, విద్యార్థుకు విద్యాబుద్ధులు నేర్పించి వారిని గురువుకు మించిన శిష్యులుగా తీర్చి దిద్దడమే ఉపాధ్యాయుల లక్ష్యమని విశ్రాంత ఉపాధ్యాయులు సరస్వతమ్మ, కాసా విజయభాస్కర్‌రెడ్డి అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో గురుపూజోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. హెచ్ఎం ఎం.కొటయ్యతో పాటు ఉపాధ్యాయులు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఉపాధ్యాయ బృందం విశ్రాంత ఉపాధ్యాయులను సన్మానించారు. అలాగే విద్యార్థులు దుశ్శాలువా, పూలమాలలతో ఉపాధ్యాయులను సత్కరించారు. ఉపాధ్యాయులు శాస్త్రి, మహబుబ్‌బాష, రవీంద్రారెడ్డి, రాజారెడ్డి, నారాయణ మూర్తి తదితరులున్నారు. స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు ఎం.వి.విజయలక్ష్మిని విద్యార్థినులు సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. సీనియర్ ఉపాధ్యాయురాలు రామలక్ష్మమ్మ సిబ్బంది, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

పవిత్రమైనది ఉపాధ్యాయ వృత్తి

ఆళ్లగడ్డ : ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని సీఐ రమేష్‌బాబు అన్నారు. స్థానిక రోటరీ భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డాక్టర్ సర్వేపల్లి రాధకృష్ణన్ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థినుల నృత్యాలు ఆకట్టుకున్నాయి.

- ప్రైవేటు పాఠశాలల సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఇండియన్ గ్లోబల్ స్కూల్‌లో ఉపాధ్యాయ దినోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ప్రైవేటు పాఠశాలల సంఘం జిల్లా అధ్యక్షుడు అమీర్‌బాషా సర్వేపల్లి చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం గురువులను సన్మానించారు.



ఆళ్లగడ్డలో ప్రైవేటు విద్యాసంస్థల ఆధ్వర్యంలో గురువులను సన్మానించిన దృశ్యం



రుద్రవరం ఆదర్శ పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణ చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయ బృందం



దొర్నిపాడులో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ సభ్యురాలు



చాగలమర్రి జెడ్పీహైస్కూల్‌లో విశ్రాంత ఉపాధ్యాయులు సరస్వతమ్మ, కాసా విజయభాస్కర్‌రెడ్డిలను సన్మానించిన ఉపాధ్యాయ సిబ్బంది



చాగలమర్రి బాలికల ఉన్నత పాఠశాల హెచ్ఎం విజయలక్ష్మిని సన్మానిస్తున్న విద్యార్థినులు

రక్తదానం చేసి ప్రాణదాతలు కండి



రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న షేక్.బాబులాల్

చాగలమర్రి: రక్త దానం చేసి ప్రాణ దాతలు కావాలని వైఎస్సార్‌సీపీ మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ బాబులాల్ అన్నారు. ఆయన మంగళవారం స్థానిక ఎస్‌వీ డిగ్రీ కళాశాల ఆవరణలో సహారా సోషియల్ వెల్ఫేర్ మరియు బ్లడ్ డోనర్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రక్తహీనత కారణంగా చాలా మంది అనారోగ్యానికి గురవ్వటం, అలాగే వివిధ ఆపరేషన్ల సమయంలో, ప్రమాదాలు జరిగిన సమయంలో కావలసిన బ్లడ్ గ్రూప్ రక్తం అందుబాటులో లేక చాలామంది మృత్యువాత పడుతున్నారన్నారు. అలాంటి వారికి రక్తదాన శిబిరాల ద్వారా సేకరిస్తున్న రక్తం ఉపయోగ పడుతుందన్నారు. శిబిరంలో సుమారు 87 మంది కళాశాల విద్యార్థులు, యువకులు, ప్రభుత్వ ఉద్యోగులు రక్త దానం చేసినట్లు సహారా సొసైటీ అధ్యక్షుడు హుసేన్‌బిలాల్ తెలిపారు. శిబిరంలో సేకరించిన రక్తాన్ని కడప పట్టణంలోని గోగా పార్వతమ్మ బ్లడ్ బ్యాంకులో నిల్వవుంచనున్నట్లు వెల్లడించారు. ఎవరికైనా అత్యవసరంగా రక్తం అవసరమైతే 63017 71810, 90636 30163, 83408 87416, 76719 94151అను నంబర్లకు సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ముల్లా.రఫి, జూనియర్ కళాశాల కరస్పాండెంట్ ఆర్.ఎస్.రమణ, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ షాబుద్దీన్, వాసవి విద్యా సమాజం ఉపాధ్యక్షులు మదనపల్లె సత్యనారాయణ, ప్రభుత్వ ఖాజి యూనుస్‌బాషా, కో–ఆప్షన్ సభ్యుడు ఇబ్రహీం, మన్సూర్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి తైక్వాండో పోటీల్లో ప్రతిభ



తైక్వాండో పోటీల్లో ప్రతిభ చూపిన క్రీడాకారులు

నంద్యాల(న్యూటౌన్): 14వ జాతీయ స్థాయి ఓపెన్ తైక్వాండో చాంపియన్‌షిప్ పోటీల్లో నంద్యాల క్రీడాకారులు ప్రతిభ చాటినట్లు మాస్టర్ అబ్దుల్‌మజీద్ మంగళవారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 2 నుంచి 4వ తేదీ వరకు జార్ఖండ్ రాష్ట్రం రాంచీలో జరిగిన పోటీల్లో నంద్యాల క్రీడాకారులు పలు పతకాలు సాధించారన్నారు. ఎస్.నీరజా అండర్–33 విభాగంలో బంగారు పతకం, ఎం.సానియా అండర్–73 విభాగంలో రజతం, జి.సింధు అండర్–24 విభాగంలో రజతం, జి.పల్లవి అండర్–18 విభాగంలో రజతం, ఎస్.లక్కీ అండర్–26 విభాగంలో కాంస్య పతకాలు సాధించి ఉమ్మడి జిల్లాకు గుర్తింపు తెచ్చారన్నారు.

జాతీయ కరాటే పోటీల్లో ..

జాతీయ స్థాయి కరాటే పోటీల్లో ఈనెల 3వ తేదీన కర్నూలులో జరిగిన 11వ నేషనల్ లెవెల్ ఓపెన్ కరాటే చాంపియన్‌షిప్ పోటీల్లో మార్నింగ్‌స్టార్ విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి మెడల్స్, ప్రశంసా పత్రాలు సాధించారని కరాటే మాస్టర్ నూర్‌బాషా, హెచ్ఎం ఝాన్సీజోసెఫ్‌లు మంగళవారం తెలిపారు. హర్షకుమార్, నిరంజన్, శ్రీరామాంజనేయ, మణిదీప్‌రెడ్డి, వర్షిత్‌కుమార్‌లు వెండి, కాంస్య పతకాలు సాధించారు.

భక్తిశ్రద్ధలతో అష్టాదళ పాద పద్మారాధన సేవ



సంజీవనగర్ రామాలయంలో దర్శనమిస్తున్న శ్రీలక్ష్మీవేంకటేశ్వరస్వామి

నంద్యాల(వ్యవసాయం): పట్టణంలోని గాంధీచౌక్‌లో వెలసిన శ్రీకాళికాంబ చంద్రశేఖర దేవస్థానంలో శ్రావణమాసం పురస్కరించుకొని మంగళవారం అమ్మవారికి అష్టాదళ పాద పద్మారాధన సేవ వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామునే అమ్మవారి మూల విరాట్‌కు సుప్రభాతసేవ, పంచామృతాభిషేకాలు, వివిధ రకాల పండ్ల రసాలు, నిమ్మరసంచే ప్రత్యేక అభిషేకం చేశారు. అమ్మవారిని మంగళగౌరి అలంకారంలో అలంకరించి అనంతరం 108 వెండి పుష్పాలచే ప్రత్యేక పూజా కార్యక్రమం చేపట్టారు. అనంతరం అమ్మవారికి చీర, ఒడి బియ్యం కార్యక్రమాన్ని సమర్పించి మహామంగళ హారతులు ఇచ్చి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఈఓ లక్ష్మీనారాయణ, అర్చకులు రాఘవేంద్రాచారి, సుబ్బాచారి, ఆరవేటి వాసు తదితరులు పాల్గొన్నారు.

సంజీవనగర్ రామాలయంలో..

సంజీవనగర్ రామాలయంలో వెలసిన శ్రీలక్ష్మీవెంకటేశ్వరస్వామి వారికి శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని మంగళవారం 108 వెండి పుష్పాలచే అష్టాదళ పాదపద్మారాధన సేవ నిర్వహించారు. కార్యక్రమంలో భగవత్ సేవా సమాజ్ సభ్యులు పాల్గొన్నారు.

గృహాల మంజూరుకు ప్రతిపాదనలు

శిరివెళ్ల: నవరత్నాలు– పేదలందరికీ ఇళ్లు పథకం కింద మండలంలో కొత్తగా ఇళ్ల మంజూరుకు ప్రతిపాదనలు పంపామని హౌసింగ్ ఏఈ నాగశేఖర్ మంగళవారం తెలిపారు. సొంత స్థలాలు, జగనన్న కాలనీల్లో కూడా ఇళ్ల నిర్మాణాలకు ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. బోయలకుంట్లలో 30, కోటపాడులో 45, శిరివెళ్ల 39, గంగవరం 5, గోవిందపల్లె 8, గుంప్రమాన్‌దిన్నె 18, గుండంపాడు 10, జీనేపల్లెలో 14, కామినేనిపల్లె 9, మహదేవపురం 9, వనికినిదిన్నె 10, యర్రగుంట్లలో 4 ఇళ్ల కోసం ప్రతిపాదనలు పంపామన్నారు.

రేపు ఇస్కాన్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



దేవతా మూర్తులకు పూజ చేస్తున్న దృశ్యం

రుద్రవరం: మండలంలోని హరినగరం సమీపంలో ఇస్కాన్ మందిరం వద్ద గురువారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. స్థానికులతో పాటు వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో తరలి వచ్చే భక్తాదులు, అధికారులు, ప్రముఖులకు వసతులు కల్పించేందుకై పందిర్లు వేయిస్తున్నారు. పదివేల మందికి భోజన వసతి కల్పించేందుకు ఏర్పాట్లు చేపట్టారు. ఇస్కాన్ ఇన్‌చార్జ్ చంద్ర కేశవ దాస్ మాట్లాడుతూ.. శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో భాగంగా గురువారం సాయంత్రం యువకులు ఉట్లోత్సవ పోటీలు ఏర్పాటు చేశామన్నారు. గెలుపొందిన వారికి బహుమతుల ప్రదానం చేస్తామన్నారు. అలాగే పలు రకాల సాంస్కృతిక కార్యక్రమలు, రాత్రి ఆంధ్ర గాన కోకిల ఏపీ సుబ్బారావు కుమారుడు వెంకటేశ్వరరావుతో శ్రీకృష్ణ రాయబారం నాటక ప్రదర్శన ఉంటుందని చెప్పారు. అలాగే రాధా గోవిందులకు మహా కుంభాభిషేకం నిర్వాహణకు సిద్ధం చేశారు.

కుమారస్వామికి విశేష పూజలు

శ్రీశైలంటెంపుల్: శ్రీశైల శ్రీభ్రమరాంబామల్లికార్జునస్వామివార్ల ఆలయ ప్రాంగణంలోని కుమారస్వామి ఉపాలయంలో మంగళవారం సందర్భంగా అర్చకులు విశేష క్రతువులను నిర్వహించారు. కుమారస్వామికి అభిషేకము, సుబ్రహ్మణ్య అష్టోత్తరము చేసిన అనంతరం స్తోత్రపారాయణాలు చేశారు. స్వామివారికి పంచామృతాలు, వివిధ పండ్ల రసాలతో అభిషేక కార్యక్రమం నిర్వహించారు.

యాగంటి ఆలయానికి పెరిగిన ఆదాయం

బనగానపల్లెరూరల్ : మండలంలోని యాగంటి క్షేత్రంలో శ్రీ ఉమామహేశ్వరస్వామి ఆలయ ఆవరణంలో భక్తుల సౌకర్యార్థం పండ్లు, బొమ్మల అంగడి, ఐస్‌క్రీము అమ్ముకునే హక్కు నిమిత్తం మంగళవారం బహిరంగ వేలం నిర్వహించారు. ఆలయానికి ఆదాయం పెరిగిందని కార్యనిర్వాహణాధికారి చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. పండ్లు, బొమ్మల అంగడిని బి మహేంద్రనాథ్‌రెడ్డి అనే పాటదారుడు అత్యధికంగా రూ.6.40లక్షలకు దక్కించుకున్నారన్నారు. అదేవిధంగా ఐస్‌క్రీం అమ్మకం హక్కును కె.కిశోర్‌కుమార్ అత్యధికంగా రూ.2.50లక్షలకు పాడి దక్కించుకున్నారు. గతేడాదికంటే రూ.20 వేల ఆదాయం పెరిగిందని ఈఓ తెలిపారు. టెంకాయల విక్రయానికి బహిరంగ వేలంలో సరైన ధర పాటదారుల నుంచి రాకపోవడంతో ఈ నెల 16వ తేదీకి వాయిదా వేసినట్లు ఈఓ తెలిపారు. కార్యక్రమంలో పర్యవేక్షణాధికారి హరిచంద్రారెడ్డి, చైర్మన్ తోటబుచ్చి రెడ్డి పాల్గొన్నారు.

న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి



మాట్లాడుతున్న రాష్ట్ర బార్ కౌన్సిల్ మెంబర్ రామిరెడ్డి

నంద్యాల(వ్యవసాయం): న్యాయవాదులకు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని రాష్ట్ర బార్ కౌన్సిల్ మెంబర్ ఆలూరు రామిరెడ్డి అన్నారు. మంగళవారం బార్ అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రం విడిపోవడం వల్ల చనిపోయిన న్యాయవాదుల కుటుంబాలకు డెత్ బెనిఫిట్స్ సకాలంలో రాకపోవడం బాధాకర విషయమన్నారు. వీటిని సకాలంలో పరిష్కరించడానికి తనవంతు సహకారం అందిస్తామని చెప్పారు. సీనియర్ న్యాయవాది గురుప్రసాద్ న్యాయవాదులకు క్రిమినల్ చట్టాలపైన అవగాహన కల్పించి వారికి సందేహాలను నివృత్తి చేశారు. అనంతరం బార్ అసోసియేషన్ సభ్యులు వారిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు విజయశేఖర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు రఘుప్రకాష్, ప్రతాపరెడ్డి, ఎస్ఎన్ ఖాద్రి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

భక్తులను మెప్పిస్తేనే నిజమైన సంతృప్తి

- మహానంది ఈఓ చంద్రశేఖర్‌రెడ్డికి ఘనసన్మానం
- ద్రోణాచార్య అవార్డును అందించిన రామకృష్ణ విద్యాసంస్థలు



ఈఓ కాపు చంద్రశేఖర్‌రెడ్డిని సన్మానిస్తున్న చైర్మన్, అతిథులు, సిబ్బంది

మహానంది: మహానందీశ్వరుడి దర్శనార్థం వచ్చే భక్తులు మెచ్చుకుని ఆనందిస్తే అదే నిజమైన సంతృప్తి అని ట్రస్ట్‌బోర్డు చైర్మన్ కొమ్మా మహేశ్వరరెడ్డి, రామకృష్ణ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి అన్నారు. ఉపాధ్యాయ వృత్తి నుంచి పదోన్నతులు పొంది మహానంది ఈఓగా బాధ్యతలు స్వీకరించిన కాపు చంద్రశేఖర్‌రెడ్డిని ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మంగళవారం ఘనంగా సన్మానించారు. వారు మాట్లాడుతూ బాధ్యతలు తీసుకుని రెండేళ్లు పూర్తి కాకముందే ఆలయాన్ని ఎంతో అభివృద్ధి చేశారన్నారు. నిబద్ధతో, నిజాయితీగా పనిచేస్తూ పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టి మహానంది ఖ్యాతిని పెంచారన్నారు. అనంతరం రామకృష్ణ విద్యాసంస్థల తరపున ఈఓకు ద్రోణాచార్య అవార్డును అందించి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వేదపండితులు రవిశంకర అవధాని, ప్రధాన అర్చకులు మామిళ్లపల్లి అర్జున శర్మ, ఉపప్రధాన అర్చకులు వనిపెంట జనార్దన శర్మ, ధర్మకర్తలు గంగిశెట్టి మల్లికార్జున, హేమలత, తపిల లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

మహానంది సూపరింటెండెంట్ శ్రీధర్‌బాబు బదిలీ

మహానంది: మహానంది దేవస్థానంలో సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న శ్రీధర్‌బాబు బదిలీ అయ్యారు. మూడు నెలల క్రితం జరిగిన బదిలీల్లో కాణిపాకం దేవస్థానం నుంచి ఆయన మహానంది వచ్చారు. అనంతరం ఆయన డిప్యూటేషన్‌పై మంగళవారం బదిలీ అయ్యారు. శ్రీధర్ బాబును ఈఓ కాపు చంద్రశేఖర్‌రెడ్డి, సూపరింటెండెంట్ ఓంకారం వెంకటేశ్వరుడు, సిబ్బంది సన్మానించారు.

ఎడతెరపిలేని వాన



వరి పంటను ముంచెత్తిన వర్షపు నీరు

రుద్రవరం: మండలంలో నాలుగు రోజుల నుంచి వర్షం ఎడ తెరపి లేకుండా కురుస్తూనే ఉంది. దీంతో వాగులు వంకల్లో నీరు ప్రవహిస్తోంది. నర్సాపురం, ముకుందాపురం, అప్పనపల్లె, ముత్తలూరు తదితర గ్రామాల్లో పలు కాలనీలు జలమయం అయ్యాయి. అలాగే రైతులు ఖరీఫ్‌లో సాగు చేసిన మినుము, మొక్కజొన్న, పత్తి, వరి తదితర పంటల్లో వర్షపు నీరు నిలిచింది. మరి కొన్ని గ్రామాల వైపు ఎగువ భాగాన వర్షం అధికంగా కురవడంతో నీరు పంట పొలాల్లో కట్టలు తెంచుకొని దిగువకు పారింది.



క్రిష్టిపాడు వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న కుందూనది

పొంగి ప్రవహిస్తున్న వాగులు

దొర్నిపాడు: గత మూడు రోజులుగా నిరంతరాయంగా కురుస్తున్న వర్షాలకు కుందూ, వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. ఇన్నాళ్లుగా వర్షాలు లేక కంది, మిరప, పత్తి పంటలు ఎండుముఖం పట్టాయి. ప్రస్తుతం కురిసిన వానలు పొలాలు నిండుగా పదును కావడంతో రైతులు సంబర పడుతున్నారు. అలాగే కేసీ, కందూకు రావడంతో వరి పంటలకు ఉపయోగకరమని హర్షం వ్యక్తం చేస్తున్నారు. రబీలో సాగుచేయనున్న జొన్న, శనగ పంటలకు కూడా ఈ వర్షం శుభారంభం పలికింది.